విషయసూచిక

ద్వితీయఖండము.

కాలసర్పము

ద్వితీయ ఖండము

మొదటి ప్రకరణము

శ్యామలారావు

ఛీ! దురాత్మా! మఱల నాగున్న మెందులకు ద్రొక్కితివి? కలుషహృదయా! "పుట్టమై చూడవచ్చి పయ్యమై దుయ్యబట్టినదన్న" ట్లాచరించితివే? ఇంతకాల మామహానుభావునియొద్దఁ బెరిగితివే. ఆఱునెలలు సహవాస మొనర్చి వారు వీరగుదురను సామ్యము నీయెద్ద నిరర్థకమైనదా? ఆపుణ్యమూర్తి సునీతబోధలన్నియు నీపట్ల బూడిదలోఁ బోసిన పన్నీరైనదా? దుర్మతీ! ఛీ! ఛీ!! యని బిల్చి బిల్చి క్రియ కామము గూడ నంతర్ధాన మొనరించితివా బాలికా! లెక్కలేనన్ని కష్టములు దొంతరదొంతరలుగాఁ దెచ్చి నాపైఁ బడవైచి-నన్నేడిపించి—నాపవినాశన మాకాంక్షించియున్న నీవు—పాపీ! నరాధమా!—మానవరూపపిశాచమా!—నీవు సిగ్గులేక-యుచ్చనీచములు లేక-మానాభిమానములు లేక - మఱల నేమని నాయింటికివచ్చితివి? నన్నికనైనను బ్రతుకనీయఁదలఁచుకొనలేదా? నీ విషయమై దగిన కట్టుబాటులన్నియు నొనరించితిని. సరిగా రెండుదినములలో నిన్ను నిక్కంబు మొక్కించు నేర్పాటు నొనరించి—నిన్ను నిక్కంబు మొక్కింపకున్న నవ్వ దనుమా. నీ—

బావా! ఏటికిట్టి యసంబద్ధాలాపము లాడెదవు. నేనే హంతకుండనైనచో నాసంగతి నీకు దెలిసినప్పుడుగూడ నింత బహిరంగముగా

నీకంటబడుదునా ? ఎఱిఁగి యెఱిఁగి జుట్టుచేతికిచ్చు నిర్భాగ్యుఁ డెందైన నుండునా ? నీవింతమాత్ర మూహింపక పోయితివేమికర్మము. అదిగాక నీకీ విషయమున నేనిప్పుడేమి చెప్పుటకును నసమర్థుఁడనై యున్నాను. ఈవ్యవహారమున కిది మొదలని నిర్ధారించుటకే కష్టముగనున్నది. ఒక్క తలవెంట్రుకతో—కాలిగోరుతో-చేతికఱ్ఱతో - చినిగినవస్త్రము తో—దేనితోనో యొకదానితో - నెట్టివ్యవహారమైనను-నెట్టి గంభీర రహస్యమైనను నిముషములో ఛేదింపవచ్చును. మనుజుని బట్టవచ్చును. ఇచ్చుటట్టిదిగూడ నద్దియును లేదే. నీవాక్యమువలన మాశ్యామలగూడ హంతకులపాలైన ట్లూహించుచున్నాను. కడచినరేయి దస్యుల బారి నుండి యామెను రక్షించితిని. ఆమె నన్ను నిందించి వెడలిపోయి మఱల ప్రమాదమున బడినట్లున్నది ? కట్టా ! ఎంతదురవస్థ వచ్చినది !

బావా ! ఉపకారమునకుఁ బోవ నపకార మెదురైన దన్నట్లుల నైనది నాపని. మీదూషణభూషణ తిరస్కారంబులు నేనరకుగొనను. సరిగా నాల్గుదినములు దాటకుండ సరియైనకారణములతో—తగిన విమర్శనములతో—హంతకుని బహిరంగపరతును. మాశ్యామలను— మీయమ్మనుగూడ దొరకనిత్తును. అంతవఱకిక్కడకు రాను.

అని వెంటనే రాజారావు వెడలి వీధిలో దనకొఱకు గనిపెట్టు కొనియున్న గోవిందుతోఁ గలసి యెక్కడికో వెడలిపోయెను.

అంత యింటికిని యిప్పుడున్నవారు పార్వతియుఁ గామేశ్వర రావునుమాత్రమే. కామేశ్వరరావు ప్రాజ్ఞుఁడేగాని యుబలకంబున భయస్థుఁడు. అందుచేతనే రాజారావు హంతకుఁడని పూర్ణముగా నమ్మియు విడచివైచెను.

ఇంతట నచ్చుని దబ్బపండువంటి శరీరచ్ఛాయగలిగిన యిరువది యేండ్ల యువకుఁ డొకఁ డరుదెంచి కామేశ్వరరావును గాంచి:—

"అయ్యా! తమరేనా కామేశ్వరరావుగారు ?" అని ప్రశ్నించెను.

"అగును. తమరెవ్వరు ?"

"తమరు కడచిన రేయి కాకినాడ D. S. P. గారితో మీ వ్యవహారమంతయు జెప్పి చాకచక్యముగల డిటెక్టివుగా వలయునని గోరితి రట. వారు నన్నిక్కడకు రహస్యముగా బంపి చినారు."

కామే—అయ్యా! తమరా! ఇటు గూర్చుండుడు. ఇచ్చటిదివఱకు నడచిన వ్యవహారమంతయు D. S. P. గారు తమకు తెలియం గించిరా ?"

"ఆహా! తెలిపిరి."

కామే—"తమ నామధేయము ?"

"శ్యామలరావు"

కామే—చిత్రము. మా బావమఱది గారే మాయీ వినాశనము నకు మూలకారణమని నాయభిప్రాయము. మా యేడువాండ్రకు గూడ వానిపైననే యనుమానము. అన్నగారని యైనను జూడక వెంటనే యాతని పోలీసువర మొనర్ప్చుమని కోరినది. నేను వింటినిగాను. కట్టు కడవట కాలేడా సుగుణవతిని—నాభార్యను—తన సోదరిని—నా సౌభాగ్యరాశిని—నా శ్యా మ-ల-ను—

శ్యామ—చంపివైచెనా ? ఎక్కడ ?

కామే—చంపుట గాదు. నా మాతృదేవత నపహరించినట్లే యామెనుగూడ నపహరించెను. ఇంతకొక్క క్షణమునకు ముందే యాతడిటకు వచ్చి నాచే చీవాట్లుల దిని వెడలిపోయెను.

శ్యామ—ఇదియంతయు నొక చిత్రమగు కట్టుకథవలె నున్నది. కొందఱను దాచుట—కొందఱకు విషప్రయోగము చేయుట—కొందఱను—కత్తి కెఱజేయుట—ఇన్నిరకములగా నా హంతకుడు సంచరించుట కేమికారణమో తెలియదు. రాజారా వేకారణముచేత నో గొప్ప సరళమార్గములు విడచి—దుష్కరమార్గంబుల బట్టినాడు.

అందువలననే యీయాక్షేపణ మింతవరకు వచ్చినది అంతేగాక కావలయు
నని యీయాక్షేపణ మింతవరకు తెంపిననేగాని—నిజముగ కిది యింత
దూరము [illegible] వలసినదిగాదు.

కామే—మీకు తోచిన సరళమార్గ మేది?

స్వామి—ఇంకేటి సూక్ష్మబుద్ధి గలవానికిగాని యీయభిప్రాయము పట్టించుట [illegible]గదు. ఇతరులకు నాభావమెఱింగించుచుంటిని వినుడు. [illegible] దొంగవాడు కుమారుడనియు—అదృష్టవశంబున గొప్పవారి కుటుంబములో పెరిగెననియు నొకయుత్తరములో మీకు తెలియజేసినయెడల మీకు నష్టమేమి? ఏదియో యొకకారణముతో కల్పించినను—ఆ వాక్యములకు దీపస్వాతంత్ర్యమైనను సత్యముండవలయును. ఆ దుర్మార్గుడు మీ పార్వతిని ప్రేమించుటయు—మీ పార్వతి వానిని ప్రేమించుటయు మీ కెఱింగినచో వలపు స్థిరపడిన వెనుక తన నిజవృత్తాంత మా యువకుని కెఱింగించి—వారిరువురును కలసి నాటి నుండియు మీకు జోపుట కేర్పాటు లొనరించుకొని—మీయాస్తినంతయు నీ కొఱకు [illegible] దుర్భేద్యంబగు నీ కుతంత్రమును పన్నియుందురు.

కామే—నాది కేవల మనోహామైన గావచ్చును. నాసందియమును బాగ్గముగా వినుడు. వారివలపు స్థిరపడినది. మీయాస్తి వారికి నిరాఘాటముగా—నిరాక్షేపణీయముగా జెందవలయును. ఈమీయాస్తి కేవలము మాధవరావుగారి స్వార్జితము. మునుముందాయన పోయినచో నింజనకుడే యాయాస్తి కధికారి యగును. అప్పుడది పిత్రార్జితమగును. ఆ తరువాత నవగా మాధవరావు తరువాత మీ జనకుడును తరువాత మీరును—గతించినచో—మీవారసులలో నెవ్వరో యొకరు వారసులగుదురు. అప్పుడా యాస్తియంతయు పార్వతికి దక్కుట కష్టము. కొద్దిరోజు [illegible] రహస్య పరిశోధకశా

ఖలో౯ జబు చేయుచున్న రాజారాం భూహించి—తిన్నప్రియురాలి
కెఱింగించె—రాజారాము యంగీకారము బడసి—మాధవరావుగారి
కంటె ముందుగా రఘునాధరావుగారిని బంపవలచి సమయ
ము జూచికొని యాతనిపైనుండి మోటారు గాడిచ్చి—ఆ దెబ్బ
లచే నాతడు మరణించినట్లు పమానపడుదురనుకొని విషమిచ్చి వైచెను.
ఆ రహస్యమును గ్రహించిన యుహితుడెవ్వడో జాలీసు కూడి వైచెను.
కనుగలిగినట్లు మంగియువలసిన వ్యవహారము వెల్లడికాలేదు. యెల్లరియె
నది. అంగ చే తప్పించు కొనుటకై వారు బ్రయత్నించవలసినద్ని—
తానే యింకరాష పరిశోధకునిగా నున్నచో దనరహస్యము వెల్లడి
గాదను తలంపున కాకినాడ వెడలి D. S. P. గారి సంద్దేశగాననుమను
గొట్టి తానందుకు నియమింపబడి వ్యవహార మంతయు గాడిదగత్తర
జేసివైచి-ఎప్పటికట్లు విలయిన సప్పెల్ల నీ నేరమితరులపై నెట్టివేయు
దలచెను. రఘునాధరావుగారు చనిపోవుటచే వారితాతగారగు మాధవ
రావుగారు విల్లు వ్రాసిరి. ఆ విల్లు సంగతి గనిపెట్టి యుండి పార్వతియే
గైంకర్యము జేసి గోవిందుడు దొంగయని పట్టియొప్పగించినది. విల్లు
సంగతి యెరికిని దెలియని కారణమున గోవిందుడు దొంగయని యెల్ల
రును నిశ్చయించిరి. తానే పరిశోధకుడు గాన తనపైకి నేరము వచ్చు
నప్పుడెల్ల - తన్మిత్రులు సంశయించునప్పుడెల్ల—తన బుద్ధిచాతుర్య
ముచే దప్పించుకొనుచు వచ్చెను. నేరమితరులపై మోపు చేయుచుండెనే
గాని—వారిపై బలవత్తరములగు సాక్ష్యములు దేజాలకుండెను. ఇట్లే
ఇంకొకసారమలో నిన్నును సంహరించి నీచల్లెలీయానదాస్థికిని యుత్త
రాధికారిణియై—స్థిరాస్థి విక్రయించి రొక్కముక్రిందమార్చి చల్లగా
దమ నిర్ణీతస్థలమునకైనను వెడలిపోవును. ఆత్యాచారాధమునిక్రింద
నెవ్వరినో మతికంబ మెక్కించి-దొరతనము వారి నావిధముగా మోస
గించి-బహిరంగముగా నిచ్చటనైనను జీవింతురు. ఇది మనమునందినను

కొని పని ప్రారంభించినచో నెంకను రహస్యము లున్నవో బయటబడ వచ్చును. ఆవిషయములు విసర్జించి—తన్ను ద్రోహము జోర్పుచో-గమ్యస్థాన మేవాటికైన జేరుట కవకాశముగలదా? నేరస్థుడు పట్టుబడుటకు వీలున్నదా?

కామే—బాబూ! మీసంశయ మెంతయు సత్యమైయున్నట్లు పొడకట్టుచున్నది. నిజముగా వారికట్టి దురభిప్రాయమున్నది. గావుననే సరియగుమార్గమున వారిరహస్యమును భేదించుటకు యత్నించలేదని నేనును సంశయించుచున్నాను. కాని యీవిషయమున మిమ్ము గొన్ని ప్రశ్నలడిగెదను. వానికి సదుత్తరములిచ్చి నాసంశయవిచ్ఛేదము గావింపుడు. వారిపై నభిమానముతో నడుగుచుంటినని భావింపకుడు.

శ్యామ—తప్పకడుగుడు. అందువలన నాయనుమానము మరింత స్థిరపడవచ్చునుగదా?

కామే—మాతండ్రియు - మాతాతయు నాతని క్రోధాగ్నికి గురియైనతరువాత-మాతమ్ముని యాదుష్టాత్ముని యనుచరులు ప్రమందించిరిగదా? ఆరాత్రియే నన్నును, నా భార్యను, నామరదలునుగూడ నేల తుదముట్టింపలేదు?

శ్యామ—చంపవలసినదే కాని యెందులకు సంశయించిరో యిప్పు డెట్లు చెప్పగలము. ఒకటిమాత్రమున్నది. మీముప్పురిలోనను నేరినో యొకరిని హంతగా నిశ్చయించి యురికంబనెక్కించి తమకీడు బాపుకొనదలచి యున్నాడు గాన నొక్కమారుగా నందఱను సంహరింపకయుండిన నుండవచ్చును. మిమ్మందఱ నొక్కమారు జంపినచో నేరము కెవ్వరిమీఁదికి ద్రోయుట కాతని కవకాశముండదుగదా?

కామే—అట్టియభిప్రాయ మున్నవాఁడింకొక యిరువుర నుజంపి మూఁడవవారిపైకి నేరము నెట్టివైచినచో వారి యాశయముదీరదా?

శ్యామ—అక్షౌహిణీకొలఁది సేనల—ద్దఱి మహాయుద్ధములో నెవ్వరో యొకరిని, పార్వతిని బంధించుటయునుగదా? అప్పుడు, యువపురుషులు గూడ దొరతనమువారు బంధించినచో కష్టముగాదా? అందుచే నొక్క—రిని వధించి—మరికొందరిని బంధించి—మరియొకఁడో—ఇద్దఱో వాఁడో యని బాధింపఁబడిన వారి యనుచరులా మిగిలినవారిని తుద ముట్టించి యుందురని ప్రజలును—దొరతనమువారును గూడ విశ్వసించునటులు లోనరింపఁబడిన యట్టి కుతంత్రమును జేసియుందురు.

కామే—అగుననుగాని చిన్నటి కేమి నాభార్యను దస్యులెత్తుకొని పోవుచుండ దానిని విడిపించితినని రాజాజ్ఞావసరము. అట్లైయైన నాఁటి జామెను విడిపించుట కేమికారణము?

శ్యామ—వెఱ్ఱివాఁడా! ఇట్టివిషయంబులన్నియు నీకేమితెల బులో నుండవు. దొంగలచేతులలోఁబడిన యామెను గనిపెట్టి విడిపించిన వాఁడు హంతకుఁడనియు—దొంగలనాయకుఁడనియు ప్రజలు నమ్ము దురా? అట్టివాఁడైనచో నామెను విడిపించుట కేమికారణమని సంశ యింపరా? ఈచిన్న పటనచే దాను నిర్దోషి ననిపించుకొనవచ్చును. ఆనిర్దోషి యను బిరుదు సంపాదించిన వెనుక నాయబలను జంపుట కెంత గావలయును.

కామే—అట్లయిన మాతమ్ముఁడు వధింపఁబడిన నాటికేయి పార్వతిగూడ తలక్రిందుగా వ్రేలాడుటకు—మాతమ్మునివలెట్లు వ్రేలాడ బడక క్రింద సామాన్యముగా గట్టబడియుండుటకును గల కారణములు గూడ నిదియే యనుకొందును.

శ్యామ—నిస్సందేహముగా!

కామే—ఇంతవరకు దెలిసికొంటిమి యింక సంశయము లేమున్నవి? తొలుత పార్వతిని బంధించు టుత్తమముగదా!

శ్యామ—కాదు. నే నరహంతకపరిశోధకుండ నని యాతఁడెఱుంగఁడు గనుక వానితో స్నేహము నేను ప్రసంగించి వాని కెట్టి యభిప్రాయము గలుగఁజేయుటకై యాతఁడు ప్రయత్నించునో చూడవలయును. అదిగాక ముందెప్పటికైన రాజారావును బంధించి పార్వతిని బంధింపవలయును గాని ముందే పార్వతిని బంధించినచో—రాజారావు ప్రాణములు దక్కించుకొనును. ఒకటిరెండు దినములలో కార్యము ముగించి యాతనిని బంధింతును—మీకుటుంబము—మీయాబిడ్డయు—మీరాయనకూడ జీవించుట కల్ల. కనుక ముందు నన్ను రాజారావుతో మాట్లాడనిండు. ఇంకొక పరిశోధకుఁడు వచ్చెనని యెవరికిని దెలియనీయకుఁడు. నేనును సామాన్యునియట్లు చరించి నేరస్థునిబట్టి యొప్పగింతును.

కామే—మీచిత్తమట్లే కానిండు.

శ్యామ—నేనినాఁడు లెక్కలేనన్నిమారు వేషములు వేయుదును. లాలాయింట శిరము బడవైచినని యెల్లరనుకొను రాముని, భీముని గలిసికొనవలసి యున్నది. ఒకవేళ వారాతని యనుచరులైనఁ గావచ్చును. అట్టివానికి కొంత యంగబలముండక తప్పదు. విలుచేసికొని—లాలామాట సత్యమైనచో వారినిగూడ పట్టవలయును. ఈనాల్గుదినములనుండియు గాలక్షేపమైనదిగాని యావగింజంతపని జరుగలేదు. ఇఁక ముందట్లుగాదు. ఒకటిరెండుదినములు; తప్పిన మూఁడవ నాఁటితో—నీవ్యవహారము పరిష్కారమై తీరవలయును. మరి నాకు సెలవిండు. ముందు పోలీసువారిని తరువాత రాజారావుని గలసికొని పని ప్రారంభించెద. అని శ్యామలరావు వెడలెను.

రెండవ ప్రకరణము

అనుమానములు - విమర్శనములు

శ్యామలరావు వెడలిపోయిన తరువాత కామేశ్వరరావు వట్టినే యొక క్షణమూరక కూర్చుండి యేమియు దోపక లేచి యిటునిటు బచారుసేయుచు—మధ్యమధ్య కిటికీనుండి వెలుపలకుం జూచుచు—మరల బచారుసేయుచు—మరల జూచుచు—నిట్లు పదినిమిషములు కాలక్షేప మొనర్చి—అప్పటి నేవిధముగను మనస్సునకు విశ్రాంతి గలుగమి వసారాలోనికి బోయి చాటుక బచారుచేయుచు—నేమియో యాలోచించుచుండెను.

ఈవసారా యాయింటికి దక్షిణభాగమున నున్నది. అచ్చట నున్నవారికి వీధిగుమ్మములో నున్నవారు బాగుగా గానుపింతురు. కామేశ్వరరావట్లు వీధివైపునకు జూడగా గోవిందుడు గుమ్మము నుండి పోవుచున్నట్లు చూచి చటాలున నచ్చటకు వెడలి వాని చేయి బట్టి—

"దురాత్మా! నీవు లోని కెందులకు పోయితివి?"

"నేను దురాత్ముడనుగాను, నీ క్షేమకరుడను."

"నీవొంటరి విశ్వాసివో నాడే గ్రహించితిని."

"నిజము బయట బహుపత్రికను నీవట్లనే యూహించుకొమ్ము. అందువలన నాకేమి ప్రమాదము?"

"అగును. నా సర్వనాశన మాకాంక్షించువాని సేవకుడవు. నీవు నావలన ప్రమాదము శంకింతువా? నా సెలవులేకుండ నాయింట ప్రవేశించితివిగావున నీవు శిక్షార్హుడవు. రమ్ము నిన్ను పోలీసున కొప్పగించెదను."

"నన్ను పోలీసున కొప్పగింతువా? నీ వెఱుంగవుగాని నేను పోలీసులోనే పనిచేయుచుంటిని. నాయిష్టమువచ్చిన చోటికి యిష్టము వచ్చినప్పుడు వెడలుట కధికారముగలదు."

"ఉండుగాక నీకక్కడేమి పనియుండి వచ్చితివి ? ఏమని మూగించుకొని వెడలుచుంటివి ?"

"నే వచ్చితినని మూసుకొని వెడలుచుంటిని"

"నీవు వచ్చితివని యేమనియే నిన్ను ప్రశ్నించుచుంటిని?"

"నీవదియే ప్రశ్నించుచుంటివని నేనెఱుంగుదును. నాకిక సమాధానమీయవలసిన కర్మ లేదనియు నెఱుంగుదును. కాని నన్ను నీమిత్రులలో నొక్కనిగ నెంచుకొనినచో నీకు జాలక్షేమము.

"నీతీపిమాటలకు నేను మోసపోను. నీచేతియందున్న కాగిత మిటుదెమ్ము"

ఇట్లనుచునే జటాలుగ గలియబడి యాతనితో పెనగులాడి మొట్లో యాకాగితమును తా లాగుకొని లోనికి వెడలిపోయెను.

ఏమియు జేయజాలక పాప మా గోవిందు వెడలిపోయెను.

కామేశ్వరరావా కాగితము లోనికి పట్టుకొనిపోయి తనగదిలో కూర్చుండి యాకాగిత మేమైయుండునా యని విప్పిచూచెను. అం దిట్లున్నది.

"ప్రాణేశ్వరా !

నమస్కారములు. గోవిందుచే మీరు బంపించిన యుత్తరము జూచితిని. పరమేశ్వరానుగ్రహమున రెండు మూడు దినములలో మన వ్యవహారమంతయు కుదుటపట్టినచో జాలమంచిదే. మనమదృష్టవంతులమే మనకింతకన్న గావలసిన దేమున్నది. హత్యాపరాధకులు మీరే యని మాయన్న మిమ్మనుమానించి కడచిన రేయి కాకినాడ వెడలి D. S. P. గారితో మాటాడి క్రొత్తడిటెక్టివును రప్పించి రహస్యముగా పనిచేయించుచున్నాడు. ఆ క్రొత్తడిటెక్టివుగారు మీరు నేరస్థులని— అనేకవిధముల సమర్థించి చూపి మిమ్ముగలిసి మాటాడి తరువాత నిర్బంధింప సంకల్పించుకొని యున్నాడు. కానిండు. ఎవ్వరెట్లనుమానించినను భయములేదు. మీరుమాత్రము బట్టుదల విడవక లోకావ

వాఁడు గడించుకొనును. మీ ధైర్యమే మీకు సహాయంబగుగాక. మీ పాతివ్రత్యమే మీకు విజయము గూర్చుఁగాక! మీరు నాకిచ్చిన వాగ్దానము ఉపసంహరించుకొని.—పెండ్లిగాకున్నను—ప్రాణేశ్వరా యని సంబోధించిన నా స్వాతంత్ర్యమునకు క్షమింపుఁడు.

ఇట్లు,
మీ హృదయేశ్వరి
“భాగ్యం.”

ఇట్లున్న యుత్తరము చదువుటతోడనే కామేశ్వరరావు బుఱ్ఱ చితుకగొట్టుకొని యేడ్చెను. వేయి తేళ్లు కుట్టినట్లు బాధపడుచుండెను. ఆతని విచారము పొంగిపొరల నారంభించెను. కట్టా! ఆతని విచారమున కంతమును, దరియు నున్నదా?

“అయ్యో! ఈ దుర్మార్గురాలెంత ఘోరకృత్యమునకు గడిగట్టినది. తానింకను సంసారసౌఖ్యము లేమియు నెఱుఁగని గోలయే. ఈమె కీదుర్మార్గుని యందు దిట్టి పునర్లగ్నప్రేమ కుదురుట కేమి కారణము? వయసువచ్చిన కన్యగాన నీగజదొంగయే యామె మెడలు విరచి దుర్బోధ చేసి యుండును. ఆట్లైనా యాభిప్రాయముతోడనే యేదియో పని గల్పించుకొని నెలదినములనుండి యిక్కడ నివాస మేర్పరచుకొని యుండెను. ఆ దురాత్ముని దురుద్దేశ మెఱుంగక బావమఱదిగదా యని యింటఁ జేర్చి యన్నపానములకు చల్లగా గొంతుక నట్టేటఁగూల్చినాఁడు. ఇంటిగుట్టు లంకకు చేటనినట్టుల యీ రాక్షసునకు గుట్టునిచ్చి వానికి చేలోకయి—తన్నుగన్నవారిని—తన యన్నదమ్ములను—తాతను—గూడ బలవంతముగా చంపించి యీ యాస్తితో—తన చిత్తమువచ్చిన పురుషునితో గులుక దలంచిన యీ దుర్మార్గురాలిని యుప్పుపాతర వేసినను పాపము లేదు. మా సర్వనాశనమునకీ దుష్టాత్మురాలే ఈ కండ్లుదెఱవని కన్యయే—కారణము యొక్కఁ డనుకొనలేదు. ఔరా! ఈ లేఖలోని విషయము లెంత గంభీరముగా నున్నవి?

ఈనా దుర్గురాలికి పరమేశ్వరానుగ్రహము గావలయునట. ఇట్టి సంసారఘాతుకులకు—ఇట్టి కుటుంబనాశన కారకులకు—భగవంతుండు గూడ చేదోడగుచున్నచో ప్రపంచము బాగునా ?

రెండుమూండు దినములలో నీవ్యవహార మంతయు దాదముట్టినచో జాల మంచిదేనట. ఈవ్యవహారమనంగా నేవ్యవహారము ? సుభద్ర హంతకురాలని నిరూపించి యురికంబ మెక్కించుట ఆ విమలనన్నను—వాఘోరకృత్యము గూడ సంహరించుట—అనుమాట. ద్రోహత్వము వారంత కండ్లు మూసికొని యున్నారని యీదురితాత్ముల యభిమతము గాంబోలు. శిరీషకుసుమ కోమలశరీరముగల యబల లిట్టి ఘోరకృత్యము లొనర్చుటకు దగుదురా ? సర్వమానవులను దెగించినవారును - రాక్షసాంగనలును - చేసిన చేయంగలరేమోగాని - సంసారస్త్రీలు - అందున సంతానవతి - ఇట్టి దురంతము లొనర్పగలదా ? పోని చేసిన దనుకొందము. భర్త నెందులకు జంపివైచును. సంసారులలో నిట్టి దుర్గుణవతియున్నను—భర్తను లోపు చేసికొని—తన మనోరథములన్నియు దీర్చుకొని—యటుపిమ్మట—అవసరమైనచో—అతని జీవితమువలన దన సుఖజీవితమున గడ్డువచ్చుచున్నదని తోంచినచో—అప్పుడు జంపును గాని యీలోపున జంపదు. రాజారావు నిరూపించినంత మాత్రమున పైయధికారు లీవిషయములు జర్చింపకుండ సుభద్రను శిక్షింపంగలం గుదురా?

ఈమె దుష్టాత్మురాలు గానిచో—మాయందభిమానమున్నదైనచో—నిక్కముగను రాజారావు హంతకుండు గానిచో—నేను కాకినాడ వెడలినట్లు D. S. P. తో మాటాడి డిటెక్టివును నియమించినట్లు—ఈ జెప్పుమాటలకేల నెఱుంగజేయును. ఆనుంచు పొంచుండి—మా విస్రంభ సంభాషణ మాలించి—యీసంభాషణ మాతని కేల నెఱుంగజేయును?

ఎవ్వ రెట్లనుభవింపవలసిన భాగ్యము లేదంట. అబ్బ! ఎంతగుండె దిట్టతనము. పాపము బ్రద్దలవలె మానవమునకంత లేదు గాంబోలును? అనగా నేవింకొక చిచ్చెక్కిన నేర్పరచినను—ఒకటిరెండు దినములలో—మా చావు—సుభద్రయు—ఆమెకి తాప్మరాలి యుభయులతానుసారము గా జరిగిపోయినచో—మాతన చిచ్చెక్కిన చేయునదేమున్నది. అంతటి తో నావ్యవహారమంతయును పోవలసినదే. వారి యడియాసలన్నియు దీరవలసినదే. మా మొల్లకలను నిర్ధామధామ సమసిపోవలసినదే. అబ్బ! ముండా! ఎంత దురాత్మురాలవుంటివి?

"మీరు మాంత్రికులు పట్టుదల విడచి శోధింప గాదు గడింపవలెం దు." అనగా నాయుడావిడికి భయపడి త్రాణించవలసిన పనుల యం దశ్రద్ధవహించినచో—మానూతన శిష్యుని లేనశక్తిసామర్థ్యములు జూపినచో—వారిగుట్టు వెల్లడియగును. హారికంబ మెక్క వలసి వచ్చును. అప్పుడు వారి శ్రమకుదగిన ఫలము లోకాపవాదము కంటె వేరేమున్నది?

అబ్బ! ఇక భరింపజాలను...అదృష్టురాలిని చూడజాలను... చెల్లియని పిలువజాలను......అమె దోషములేదని తెలిసినపిమ్మట గూడ నామెను క్షమింపజాలను...హా! ఈవిశాల ప్రపంచమున నెట్టి విచిత్రమైనవి యుద్భవించినవి. తమ్ముగన్నవారి గొంతుక పరపర గోయించినదే. ఇట్టి దుష్కార్యమున కామె మనస్సెట్లొప్పినదో?—అన్నగారి సమాంతమునగా నరికించి వైచినదే. ఇంతటి ఢాకిని—ఇంతటి ఘోరపిశాచి—ఇంతటి ఘోరభయంకర నారిపిశాచి—ఇంతటి క్రూర దానవి—నిజముగా రాక్షసిగణములోనైనను నుండదు. అట్టిది మా దురదృష్టవశమున మాకుటుంబమున నుద్భవించినది. దీని విద్యావివేకములుగాంచి దీనివలన వంగడమున కెనలేని సద్యశఃప్రాప్తి యొదవు నని మురియుచుండ—

అయ్యయ్యో! ఎన్నిగాంధీల నాగరకము నశించిపోయినదే— సామ్రాజ్యము బంగారుకోటిపోయినదే— సామ్రాజ్యము భస్మమైపోయినదే—

కావున నిట్టి దుష్టులకు గాక్షి విచారించుటకంటె శిక్షించుట వలన నుపకారము కమిటీకాంతి నొందవచ్చును.

ఇట్లనుకొని తలుపులను తీసి యుగ్రమూర్తివిధంబున పార్వతియున్న గదిలోనికి బోయెను. పార్వతియున్న గదితలుపులు చేరవైచియున్నవి గాని లోన గడియవేసి యుండలేదు.

తలుపులు దబాలున త్రోయుటచే గలిగిన ధ్వనికి పార్వతి యులిక్కిపడి వెనుదిరిగి చూచెను. ఎట్టయెదుట కామేశ్వరరావు ఆతడామెను గాంచి క్రోధకంపితకంఠస్వరముతో:—

"ఈగదియం దీవేమి చేయుచున్నావు?" అని ప్రశ్నించెను.

"జాబిలియా నవల జదువుచున్నాను. ఎందులకు?"

"ఆమె సాహసచర్యలు నీ కలవడునా?"

"ఆ సాహసములు నా కెందులకు? పతిశోధనావిధానము జూచుచుంటిని."

"దొంగముండలకు దొంగపుస్తకములే గావలయును. దాని కేమి? నీకు రాజారావు వ్రాసినయుత్తర మేది?"

"రాజారావు వ్రాసినయుత్తరమా?"

"అగును. నీవాపు కొరకు వ్రాసిన యుత్తరము."

"దానితో నీ కేమిపనియున్నది?"

"నీవు దానికి వ్రాసిన జవాబు నాకు దొరికినది. అందుచే నా యుత్తరముగూడ జూడవలయునని."

"నీకాయుత్తర మెట్లువచ్చినది?"

"గోవిందుని చెంతనుండి దీసికొంటిని."

"బలాత్కారముగనా?"

"అవును."

"అది సార్థక్యములుగా [illegible]?"

"ఏదంటె సార్థక్యము లేకుండా ఏ వృత్తిలో లేదు. కల్పిత నవలలో గర్భాదానము [illegible] జూలియాకూడ కొంతకాలము నీ తల్లిగారి వద్ద [illegible]. అత్యంతమైన నా మొదటి జలవస్త్రరణము తట స్థించకుండ నుండదు."

"నీ [illegible] జూలియాంటివారిగాన నడియా?"

"ఎంతమాత్రం [illegible] నీకు నీ వేపాటి గాని నీతో [illegible] లేదు. అట్టి మేటి జూలియాతో బాల్య [illegible] బుత్తునా?"

"నీయందభిప్రాయ మేమియైనా నా కవగతమగుట లేదు."

"నను సంస్కృతమున మాటాడనేలేదే?"

"నీవు మిగుల గ్రామ్యముగా మాటలాడుచున్నావు."

"ఇందు గ్రామ్యమేమియు లేదు. నీవు ప్రాణసఖయుత్తరమువలన ద్రోహము [illegible] తెలిసినదని చెప్పుచుంటివి నిదర్శనమునపేక్షించి యిందు వచ్చితిని."

"సోదరా! ఇదేమి [illegible]. నీవు మిగుల సన్యాయముగా మాటలనుచున్నావు. సోదరి నిష్ఠించుట క్షేమంకరముగాదు."

"ఆసంగతి నాకు దెలియును. నిన్ను నీవలపు కానిని బట్టి బంధింపకున్న—అదియు దుష్టులతో నాతున్న—మాకు నిజముగా క్షేమముగాదు. వాడు బంధింపబడినచో జావగా మిగిలినవారైనను జీవించుట కవకాశములుండును. అట్లుగాదేని మాకేరికిని క్షేమముగాదను మాట వాస్తవము. అందుచే నిన్నిప్పుడి యుత్తరక్షణమున నీగదియందే బందీగా బంధించుచున్నాను. తరువాత శ్యామలరావును ప్రవేశింపించి

రాజారావును బంధింపఁజేసి తరువాతి నా ప్రయత్నమునందు మీరు గెలుపాత్ములని-దుష్టులని—పాతకులని — ఋజువుచేసెదను. మిమ్ము న్ని కంబముపైనుండి ప్రేలాడఁజేయుదును. అప్పుడు గాని నాహృదయము శాంతి గాదు. అప్పుడుగాని నేను మాతాపితృ ఋణముక్తుఁడ నగు చుండుటకు అవకాశము లేదు. అప్పుడు గాని మృతులైన వారియాత్మకు శాంతికలుగదు. అప్పుడు గాని నేను పురుషులలో — కాదు — కాదు — మానవులలో గణింపఁబడుట కవకాశము లేదు."

"ప్రజల సొగోయులకు ప్రజమేకావలయును ననునట్టి యిూదీన దృష్టి అడంపఁబడుటకు—ఉరికంబములపై ప్రేలాడునప్పటి మీదీనదృష్టి నగిత్యాగ. నాకన్నిటికి వనాహా మాపుటకు గడ్డకట్టిన మీ నెత్తుర గత్యము."

"మీ హాహాకారములు, ప్రజల ఓహో హోర్ధ్వనులు, దిక్కులు పిక్కటిల్లుచుండ—దుష్టులకు దగినశాస్త్రి యైనదని లోకు లనుకొనుచుండ—పై కంటిపిచ్చివా నావలె నున్నను—కార్యమువట్ల పట్టుదల వహించి—శక్తిలక్తియైన సంశయింప కురికంబమెక్కించె బహద్దరు కామేశ్వరరావని దొరతనమువారు కీర్తింపుచుండ— నాకింక లేని సుఖం బొదవును. అని దడాలున తలుపు బంధించి వెడలిపోయెను. పార్వతి కొరడువారిపోయెను."

మూఁడవ ప్రకరణము

—:O:—

రాముఁడు భీముఁడు.

నాఁటిమధ్యాహ్న మొంటిగంటయైనది. కామేశ్వరరావచ్చె పెచ్చుటనో తిరిగితిరిగి గృహమునకు వచ్చెను. సరిగా నాసమయమునకే యిరువురు పెద్దమనుజులు వచ్చి కామేశ్వరరావును గాంచి:—

"అమ్మా! నమస్కారములు" అనిరి.

కామే— అయ్యా! తమ రెవ్వరు?

"మా వృత్తాంతము తరువాత జెప్పెదము. మీతో కొంచెము బహిరంగా మాటాడవలెను. ఇప్పటికి కొంచెము రహస్యము. సహాయము మీరు గోరెదము."

కామే— సహాయమిచ్చుటకు నాకేమియు నభ్యంతరము లేదు గాని కనిపెట్టను శత్రుమధ్యంబునందుంటిని. మీరెరుంగినదే యున్నది. కడుపుజంపుకొనిన కాళ్ళపై బడునట్లు నా బంధుమిత్రులే నా ప్రాణాపహరణప్రయత్నము లొనర్చుచున్నారు. వారికి పెక్కుమంది సహాయులు కలరు. అందుచే మిమ్మెరుంగించినగాని మీతో రహస్యస్థలంబు నకు రాజాలనందులకు క్షమింపుడు.

"మెట్టగొంగకాయలు, సిరొంకాయలు, బెండకాయలు, పచ్చిమిరపకాయలు" అని యూరయొంటి వేళ నొక కూరగాయల కావటివాడరచుచుండెను.

"అయ్యా! మీరట్టి కట్టుదిట్టములలో నుండవలసినదే. కాని మీరు ప్రతివారి నసమ్మానించుట భావ్యముగాదు. మీ హితులమని మేము బొంకి మీరు నమ్మునిచ్చి చాటునకు వచ్చినపిమ్మట మిమ్ము బాధించిన నేమి చేయగలము? ఏదైన నద్భుప్రయత్నము విడచి కార్యసాధనకు గడంగుట తగును."

"బాబూ! కొండారవంకాయలు లేతవవ్వలు. నిండుకావిడి." అని అనుచు నా కావటివాడు లోనికి వచ్చుచుండ కామేశ్వరరావు గాంచి:—

"మాకిప్పుడేకూరయు కలదు పొమ్మ్మ" అనెను.

"నీరువంకాయలు తొలికోత కాయలు వృద్ధైనను పిడ లేదు."

“నీవుగారు! చెప్పినమాట నాల్గుదినము లెండ గోవిందభోజనప్రాప్తి యవలి గాలేని నాకు నూరకలంపకు పోవుట్లు?”

“పోనీ బాబూ! పోనీ! నరకు మంచిదంటే యిప్పుడే కాదా?” అని అనుచు కావటివాఁ డామూలటి యింటికి నడచెను.

కామే—అందుకే నేనిక్కడకి భయముతో రాఁదలచుకోన లేదు.

“అట్లయినచో నింకను కాలము సమ్మతించును. అందుకు నిమిషములు చాలును.”

కామే—అట్లయిన రండు.

అని వారి నిరువుర లోనికి దోడ్కొనిపోయెను. ఎదురింటిలోనికి కావడిబట్టుకొని పోయినవాఁ డీదియంతయుఁ జూచుచునే యుండెను. వారట్లు వెడలి లోన తలుపులు వేసికొనిన పిమ్మట నిద్దరు కావడివారొకటాలున వెనుకకు తిరిగి లోనికి వెడలి వారు లోన గడియవేసికొనిన తలుపు లీవల బంధించి చటాలున రెండవగుమ్మమును గూడ వెలుపల బంధించి వడివడిగా పరుండ నీవలకువచ్చి పార్వతి బంధింపబడి యున్న గదిచెంత కరిగి దానిని నీవలకు దీసి—

“అమ్మా! చాలవఱకు మనపని ముగిసినది. నిజముగా మనలో భగవంతుఁడున్నాఁడు. మనశత్రువులలో ముఖ్యులగువారిని బంధించితిని. ఇప్పుడు మనయింటికి మిగుల ప్రమాదము లేనిగతి సుఖప్రదంబగు స్థలంబునకు బోదము రమ్ము.”

పార్వ—గోవిందూ! నీహృదయనైర్మల్యమును కేనెంతేని సంతసించుచుంటిని. నీవింతటి విశ్వాసపాత్రుఁడవని యెఱుంగ కానాఁడట్లు నిన్ను నిందించితిని. నీసత్ప్రవర్తనగని నిన్ను నిందించినందులకు నాలో నేనే విచారించుచున్నాను. నీతో మాటాడుటకు సిగ్గుపడుచున్నాను.

గోవిం—అమ్మాయీ! సిగ్గుపడుటకును—విచారించుటకును—

ఇది సమయముగాదు. నిన్నటిదినమున మీయన్నగారితో కొందఱు పోకిరీలు చేతు లలో బడిపోయినది. ఇప్పుడా దురాత్ములయొక్క యుపాయము చూచుచుండగా దెలిసినది. వారి నాయకుల నిద్దఱినిప్పుడిచటనే బంధించితిని

పార్వ—ఆ దురాత్ములే నన్ను బాధించిన వారని యెట్లెఱింగితివి?

గోవిం—లాలా వారిని మాకుజూపించెను. వారు మిగుల గౌరవనీయులట్లు శృంగారించుకొని యిప్పటికి బయలుదేరిరి. లాలా వలన వారినిగుర్తిపట్టి—నేను కూరగాయలవాడనై—బాబుగారు పెట్టె లకు తాళాలు, బందులు గట్టువారై—బయలుదేరు వారిని వెంటాడితిమి. ఈయింటియందు దవ్వులగదిలో వారిని బంధించితిమి. బాబుగారు పోలీ సువారికి వర్తమానము నెఱింగించి వారిని దీసికొనివచ్చుటకై వెడలిరి. వారును వచ్చుచుందురు. పోలీసువారు వచ్చునప్పటికి గుమిగూడ నుండరాదు. సోదరమ్మా.

పార్వ—మాయన్నగా రెచ్చట?

గోవిం—మీయన్నగారును—ఆ దురాత్ములును మంతనము లాడుచుండిరి. అందుచే ముష్కరుని బంధించితిని.

పార్వ—మాయన్నగారు దస్యులతో మంతనము లాడుచుం డిరా? ఎంతదురదృష్టము.

గోవిం—నీదురదృష్టదేవత మిమ్ములనింతతో విడిచిపెట్టినట్లు లేదు. ఇంకను మిమ్ము గష్టములు జుట్టుముట్టు సూచనలు గాన్పించు చున్నవి. వాటినన్నిటినిగూడ బాబుగారు తెలుసుకొనుటకై యత్నించుకొని యున్నారు. ఇక మనమిం దాలసించుటవలన నెంతేని ప్రమాదము గలదు రమ్మా.

పార్వ—నేనిట్లు యధారూపమున వచ్చినచో నవమానాస్ప దము గాదా?

గోవిం—నేనాసంగతి నెఱుంగనా? ఇదిగో! ఈగుడ్డలును—

మీ సొమ్ములన్నీ — నీరూపు క్షణములో మార్పు చేయును. వెంటనే రమ్ము.

పార్వతి యాబట్టలతో లోనికిబోయి మిక్కిలి చులుకుగా నలంకరించుకొని కిటికిలో నివలకు వచ్చి చూచెను. ఎదుట బిళ్ళ బంట్రోతుండెను. ఆమె యిటునటు జూచి యాబిళ్ళబంట్రోతునుగాంచి:-

"నీ వెవ్వడవు? ఇప్పటి గోవిందుడేడి" అని ప్రశ్నించెను.

"చిత్తము నేనే యులిసవారిదేలాయతును. మీరు జనానాబండికి బయలుదేరవచ్చును." అని చిఱునగవుతో నాతడనియెను.

పార్వ—గోవిందూ! నీకీ యాశ్చర్యకరమైన వేషమును మార్చుకొంటివి? చాల సంతోషమైనది ఇంక పోవుదమా?

గోవిం—రండు.

అని యామెను దీసికొని వెడలి యొకబండిపై నెక్కించి యాబండికి వెనుక దాను నడచుచుండెను.

బండి పదిగజములదూర మగునప్పటికి పోలీసువారెదురైరి. వారి కేడెనిమిది గజములదూరములో—

"పెట్టెలకు తాళాలు బందాలుకడతాము" అని కేక వేయుచు నొకడు వచ్చుచుండెను. బండి వెనుక నడచుచున్న దలాయతునుగాంచి:-

తే. గీ. బోనులోఁబడ్డ నిర్భాగ్య ♦ మూషికమును
వేగ దినవెంచి బావురు ♦ పిల్లిపోయి
బోనులోఁబడె మూషికం ♦ బు వెలివడె
కలదె యిటువంటి చిత్రము ♦ కన్నదనునైన.

"అయ్యా! మీపెట్టెకిందాక తాళమొకటియే యిచ్చితిని. ఇదిగో రెండవ తాళము" అని తాళమిచ్చి తాళములు కట్టువాడు వెడలి పోయెను.

సెలాయు కాతాళమునకొని దానిలో దోప్పింపబడియున్న కాగిత మీవలకు దీసి చూచెను. అందిట్లున్నది.

“సుభద్రయింటిలో నీమొగుడు శీఘ్రము ఏలైన నేను, చేయున్న చేవ్రాలు నే నటకువచ్చినను శ్యామల విలాసోద్యానవనములో బంధింపబడిన దంట ఆమెను విడిపించు ప్రయత్నములో నుండెను. వీలగునప్పుడు బుకున వేషములతో నుండుట కేర్పాటు చేయుము.

అనియుండెను. చాలాసంతోషించి ఆ చూచీటి వాస్తవికి జూపించి యామెకుగూడ నాపటములచ్చి బండి తోలించుకొని వెడలిపోయెను.

తిరువాలి పోలీసువారి కందిన చీటిప్రకారం మహాయింటికి వెడలి కామేశ్వరరావు బంధింపబడియున్న గదివెంటను చేరిరి. అప్పుడు వారి కాగదిలోనుండి యీ క్రింది సంభాషణ వినిపించినది.

“మామాట వింటివేని బాగుపడెదవు?”

“మాయమ్మను విడిచివత్తురు సరియేగాని రాజారావు సంగతి చెప్పుడు.”

“అది మాకగత్యము లేదు.”

“అదేమిమాట. అతడు దొరకకున్న మాకు క్షేమమేది?

“అతనిని జంపినచో పదివేలిత్తునని యా యజమానియే చెప్పెను”

“మరెందులకు జంపితిరిగారు?”

“అతడు సామాన్యముగా లొంగునేమోయని చూచితిమి. లొంగలేదు. ఒకటి రెండుదినములలో జంపెదము. లేదా మాక్రొత్త దీకొట్టుపుగా రతని మరికొంచెము మొక్కించుమన ఏర్పాటు లొనరింతుము.”

“అతనిని మీరు జంపిన వెనుకగాని—మీరేర్పాటులవలన నాతడు మరికొంచెము మొక్కినపిమ్మట గాని మీ షరతు లంగీకరింతును. నా భార్యనుగూడ విడిపింతురా?”

“అది మాయజమాని చిత్తము. మీయమ్మను విడిపించుటకు మాత్రమే యైదువేలు గావలయును.”

"నా భార్యను గూడ విడిపించుదును. మొత్తము బతికించెదను"

ఆనాఁడు తను నాకు జాబు వ్రాసెను. మే మంతవచ్చి తక్షణమే మన ముందు మారుమూల వెలిపెట్టి రేపు రాత్రి నీతల్లిని దోచికొని వచ్చిన పిమ్మట మిగిలిన కొంచెము వేసెత్తున్నగాని"

"మీరిదివరకు దసిఁకొని రాతుర్ల కెంటికి జెవనలమును నా?"

"నిజముగను మాకే ఏకొంత గూఢ్చమున్నది. రాజు భీముల మను మేమికి నవ్వరమునకు దొంగల మొనాలి రాజస్థానమున ప్రసిద్ధులముగాము. తప్పక వోడక-ని వత్తుము."

"ఏమి మీరేనా రాకుమారుని, భీముని గని ప్రఖ్యాతిగనిన దొంగలు?"

"అగును"

"అట్లయిన మీయజమాని రాజరాణువుమాటయే."

"మాయజమాని యెవ్వరైనను నీకు నష్టము లేదు."

"మాతల్లిని శిరస్సు లాలాయింట బడవైచినవారు మీరేనా"

"అగును"

"అట్లయిన చంపినవారును మీరేనా?"

"నిస్సందేహముగా"

"మీరీ పాపకార్యములన్నియు జేయుటలో మీయభిప్రాయ మేమి?"

"మాయజమాని క్షేమముకొరకై"

"మిమ్మిప్పుడు పోలీసువారి కప్పగించిన నేమి చేయుదురు?"

"నీ ప్రయత్న మొనరింపబడలచినచో ముందు నిన్ను జంపివైతుము."

"ఛీ! తులువలారా! నన్ను చంపుట మీతరముగాదు. ఇందే యుండుడు. మీ పొగ రడగించెద."

[illegible]

[illegible] మిత్రుడా! [illegible]

[illegible] పోలీసువారు [illegible] కాళిదాసు బంధింపబడినచో మాకు ధనము లేదు [illegible] పోలీసువారు [illegible] మాకు తెలియును. [illegible] నీవు [illegible] నీవు [illegible] సిద్ధముగనుండ్రి [illegible] నీ ప్రాణములు మాకు లభించినచో మాకు చాలును. ఇక పలుకులు వాగకె నోరుమూసికొనుము.

"లోపల మాటలాడువారెవ్వరు. తలుపు [illegible]" అను పోలీసువారనిరి.

"అయ్యా! ఎవరో ధర్మాత్ములు సమయమునకు వచ్చితిరి. ఈ దురాత్ములు దురుద్దేశముతో వచ్చి నాకు మిత్రుడైన [illegible] యున్నారు. నన్ను ప్రమాదమునుండి [illegible] రక్షింపుడు."

"లోన తలుపు బిగింపబడియున్నది. తీయుడు." అని పోలీసువారనిరి.

కోటలనుండి యేవిధమగు జవాబును లేదుగాని పిడుగులాగు చున్నట్లుమాత్రము గడబిడలు వినబడుచుండెను. తలుపు లెంతగుంజి నను, విడునట్లు గనబడుట లేదు.

"మర్యాదగా దలుపులు తీయుదురా ? బలవంతముగా దలుపులు తీయించి లోనికి చొరబడుమందురా ?"

"మీకుం బ్రాణములపై నాశకలదేని గృహంబులకు బొండు. లేదేని తలుపుప్రక్క తత్తిరిల్లుడు. ఎట్లైనను మాకు సమ్మతమే."

ఇంతలో బిరుసుభటులు గునపముల సహాయమున తలుపులు విడదీసి బిలబిలలాడుచు లోపలఁబ్రవేశించిరి.

"ఢాం"మని పిస్తోలుధ్వని యయ్యెను. ఆగదియంతయు పొగతో నిండిపోయెను. పట్టపగలింట పిస్తోలు ప్రేలినదేమోయని ప్రజలెల్లరును బిలబిలలాడుచు లోనికివచ్చిరి. ఇంతలో, పొగయు పోయినది.

అప్పుడాగదియం దొకపోలీసుభటుండు చచ్చిపడియుండెను. కామేశ్వరరావు బంధింపబడియుండెను. రాముడును భీముడును నెచ్చటను గానరారు. వారేమైరో యెవ్వరికిని దెలియదు.

నాలుగవ ప్రకరణము

ఇందేది సత్యము ?

సాయంకాలము నాల్గుగంటలు కావచ్చినది. ఇంతవఱకు కాదస్యు దళనాయకులగు రామునికొరకును, భీమునికొరకును పోలీసువారు చాలవఱకు వెదకిరి గాని వారిజాడమాత్ర మెంతయును గాన్పింప లేదు. అందుచే పోలీసుభటులు నెత్తిని చెంగువైచికొని స్టేషనుకు వెడలి పోయిరి. లక్ష్మణసింగుగారు మాత్రము కారాకిల్లైనముఖముతో గూర్చుండి వచ్చిన భటులను జూచి వికటహాస మొనర్చుచు—

"నేను చెప్పినట్లే గదా ? అంటిరొక దొంగయుత్తరము. దానిని నిజమని నమ్మి కామేశ్వరరావు గృహంబున కరిగిరి. అచ్చట జరిగిన సమాచారమేమి ?" అనిరి.

"మీయట్టి యధికారులయినపుడు అపజయముకంటె వేరేది లభించును ? కూడా రావయ్యా బాబూ ! అని పిలిచి నవ్వుచు వచ్చిన నెంత ముద్దుగానుండును ? ఎటువంటి జయము లభించును ? మీకు పనిపట్ల బద్ధకము—పడినతరువాత ముక్కోపము. అందున మీరిప్పుడు రీజనుకు స్టాండుగా నికో వసును దెబ్బకొందురు. మీకే పరీక్షలకు వచ్చినతరువాత చేతికి దొరికిన నేరములుగూడ-చిటికలో దప్పిపోవుచున్నవి ? మిమ్మనిన నేమిలాభము ?" అని నారాయణస్వామి యనెను.

"ఎందుకోయి ! ఇప్పుడీ లెక్చరు ? మనకు పదిడబ్బులు కిట్టని వ్యాపారములో కష్టపడుటయనిన నాకు తలనొప్పి; ఆ బెంగవలన నాయకులని వాడెవడో యుత్తరములో వ్రాసినవే వ్రాసినాడను. వాళ్ళని పట్టుటవలన లాభము లేదని చూశాను. డబ్బువచ్చునని చూపించు— కాకాకిళ్ళి దగిలించి—సింహాపు బిల్లవోలె చురుకుగా పని చేయుదును.

సరే. అయితే వినండి. దొంగలు చాల తెలివితేటలయినవారు. పిస్తోలు బేల్చిరి. నం 636 రు కా॥ దెబ్బతగిలిన వెంటనే మరణించెను. ఎట్లో చిటికలో వారు దప్పించుకొని పోయిరి. తరువాత నాయాప్రాంతములన్నియు వెదకి 'ఏ రీటుపోయియుందురా' యని యాలోచించుచు నోటుకేబులో చేతులుంచుకొంటిని. నా చేతి కీయుత్తరము దొరికినది. ఇదిగో చూడుడు. మీ కాకాకిళ్ళికి పనిదగులు నేమో ?" అని యిచ్చెను.

లక్ష్మణసింగు దానినందుకొని యిట్లు చదివెను.

"మీ రెంతకష్టపడినను యీ వ్యవహారమున రెండుమూడు వేలకంటె యెక్కువ బహుమానము దొరకదు. మావలనను బదియుం జాలరు. ఆ ముష్టిద్రవ్యములో మూడుమంది వాటాలు. అది మీకేమి

లాభము ? సరిగా బ్రతుకైన దేవదూతలు [illegible] మూలము [illegible] గాకలసియున్నచో — నా మోక్షరాజ్యము మహోన్నతమైన మొదల్పడు సుభద్ర దోషిరాలని నీవో నిరపరాధురాలని చూపి [illegible] ముక్కిడియుండ్రేము దుష్కృత్యమైనచో, [illegible] యుండు చెప్పిన నన్ను [illegible]తో గలిసి 'నిలాంపోద్యానవనము'నకు [illegible] ఆపైన [illegible]చో [illegible] గుర్తించుటకు [illegible] బట్టబయలైనచో బిషప్పు [illegible] బ్రేలును. ఆపైన నీకు యిష్టము. కా”

“మంచి జాగాయు. (Job) మెల్లిగా యీ బహుమానం [illegible] తిమా యుద్యోగా లూడిపోయినా స్వేచ్ఛగా బ్రదుక వచ్చును. ఏమంటావు స్వామీ!” అని సింగుగా [illegible]

ఈయుత్తరము వలన సుభద్ర నిర్దోషురాలని దొమ్మ [illegible] లైనను గన్పట్టుచున్నది. ఆమె నిర్దోషురాలగుటవలనే [illegible] మని మరలంగోరితిని. ఏలాగల్లబొల్లి దృష్టాంతములు [illegible] పైయధికారులు [illegible] చేయుచున్నారు. [illegible] గాక న్నచో దెల్లదేవతను పూనింప జేయుచున్నదనుకొందును. కాని యది మిగుల దౌర్జన్యము. పిల్లలున్న నా బోటువారికి దౌర్జన్యము [illegible] గట్టినచో స్వరూపనాశనమై [illegible] అట్టివారి వెంగడము నిర్వాకమైపోవును. హిందువులమై బుట్టినంగాల [illegible] బ్రతుకు [illegible] లాగకున్న వృత్తి గతులుండవు. అయ్యవార్లు! మాతృస్థానమైనను విడని కుమారి మాధవరావుగారి దేవకి వసాయమాగా నేను బ్రదుకగజాలను. అదు నావల్లగాదు.

సింగు—నీవు మంచి బిడ్డ. తెలియును. ఈమాంతకులకు వ్యతి క్రమముగా నీవు పనిచేయదలంచితివో బిషప్పు శిరస్సుపై బ్రేలునేమో యను భయమైనను నీకు గలుగుట లేదా ? అంత పని జరిగినచో నీ పిల్లలకింక దిక్కెవ్వరు ? ఈవిధముగా మాలిన దినములలో నేనున్న [illegible]

స్తులుగూడ భిక్షచేయుట మానుకొనిరి. అనాథశరణాలయములో బిల్లలు పెరిగినను—తిభార్యకు నా ప్రీతిప్పుడు ఏమగు కేవలము ప్రమాణములన్నియు వ్యర్థములగునట్టి యున్నవనుకొంటివా? నిజము చెప్పవలసివచ్చినచో సాక్షికిచేయుట—అందుకై బోలీసుశాఖలో జరిపించుట మిగుల పాపము.

నారా—ఏమైనను నరేశ కామేశ్వరరావు దొంగయైనను న్యాయమార్గముననే బోవనుగాని వ్యర్థముగా నే సమ్మతించను. మిగత న్యాయమున కొడికట్టినచో మిక్కిలి దొరకనిది వారికి ఉపేక్షించదను. ఒకలమ్ముకొని కంకులకే విచారించుచున్న ధర్మముగూడ విక్రయించుకొనుటకు నేను సమ్మతించను.

సింహ—ఈ వ్యవహారము దుడ్డుదిద్దుబాటుగా నున్నది. కాని సాక్షిగా లేదు. ఇందు నేరస్థుడు దొరకుట దుర్లభము. ఈయుత్తరము వ్రాసినవాడు "రా"యని పొడియక్షరమే సంతకముగా నుంచినాడు. దొంగల కుర నాయకుండగు రాముడో కాక కామేశ్వరరావు మొదలయినవా రనుమానించుచున్నట్లు రాజారావో—అయి యుండవలయును. రాముడైనచో సుభద్ర నేరిడియున్నట—కామేశ్వరరావును వద్దుగించుట గోరి యీరీతిగా శ్యామలవారట మనవాడు. ఆమె జీవించి యున్నచో ఆస్తి వారికిదక్కుట కవకాశములేదు. పార్వతినిగూడ వా రపహరింపదలచుకొనిరి గాన శ్యామలనుగూడ పహరించుటకో—చంపుటకో వారు నిశ్చయించుకొనవలయును. రాజారావే ద్రోహియైనచో శ్యామలకు భయపడవలసిన పనిలేదు. చచ్చినవారికో అక్కడి పలుకే యేదన్నచున్న శ్యామల—కడకు మిగిలిన యున్నగారినిగూడ జంపుకొనుట కనుమతింపను. అందుచే యీ "రా" రాజారావని యే నానమ్మకము.

నారా—బాబూ! మీ కారాకల్పితములన్న నేనిప్పుడెందుకు

కూటబుద్ధితో గొంతు మా బుద్ధినిండ పాడుచేయుచున్నారు. శ్యామల నాటి వరకే అత్తగారగు కాంతమ్మగారి హంతకుల హస్తములలో బడియున్నది. శ్యామలను వారిష్టము వచ్చినట్లు వారు చేసికొనగలరు. చంపిన చంపగలరు. పెంచిన పెంచగలరు ! అట్టివారామె నేలగొనుదురు ? రాజారావు హంతకుడు గాడనుట కొక నిదర్శనము దొరికినది. అది యేమందురా కామేశ్వరరావు దృష్టాంతో రహస్యముగా మాట్లాడుచున్నపుడు రాజారావును జంపుడని గోర "ఆతనిని జంపినచో బడి వేలిత్తునని మాతురజనాసియే జెప్పెను." అని వారనిరి. ఆ వాక్యమున కర్థమేమో యూహింపుడు. రాజారావు వారికి విరోధియై యుంటచేతనే గదా యాతని మరణము వారు కాంక్షించి యుండిరి. వారికొక యజమాని యున్నట్లు వారిమాటలవలన దెలియుచున్నది. ఆ యజమాని యెవ్వరో గనిపెట్టవలయును. మన చేతులలో బడ్డ సుభద్ర కాళిదాను కుట్రచే శత్రువులకు జిక్కిపోయినది. అందుచే పోలీసువాని పాలబడు నమ్మకై మారురూపులు ధరించి పనిచేయుచున్నాడు, మీరు లంచ మొసగాసించి వ్యవహారము పాడుచేయ దలచుకొన్నారు. ఇంతకును—అందఱును శ్రీ వైష్ణవులైన యోగినిగారి వేవిళ్ళ కేమి కారణమనినటుల—ఎవరికివారే హంతకులుగారని నిరూపించుకొనుచున్నచో—నీ దుర్మార్గముల కన్నిటికిని నాయకులెవ్వరు ? ఈ సమస్య తేలదయ్యె. చచ్చినవారు దోషులు గారుగదా ? రాజారావు, సుభద్ర, పార్వతి, కామేశ్వరరావులు హంతకులుగారని చర్చించుకొంటిమిగదా? మనదృష్టిలో బడనివారును—ఆయింటికి సంబంధమున్నవారును యిరువురుమాత్రమే యుండిరి. ఒకడు వారినౌకరగు గోవిందుడు—రెండు కామేశ్వరరావు భార్యయగు శ్యామల. వీరిని గూడ మనము సంశయింపవలసినదే—నేరస్థులైనను గాకున్నను సంశయించుట కర్తవ్యాంతరము లేదుగదా ?

సింగు—ఏమయ్యా! నీ తెలివితేట లింతవి స్థిరమైనవని నే నెఱుంగను. దుష్టాత్ముల చేతులలోఁబడి ప్రాణములు గోల్పోవుటకో ఆజన్మకాలమును వారిని చెఱసాలలో బంధించుటకో సిద్ధముగానున్న శ్యాముల హంతకురాలని సంశయింతువా? ఎట్టియాధారమును లేని గోవిందుని సంశయింతువా? అట్లయిన కుమారమాధవుఁడు కూడ హంతకుఁడేమో యాలోచింపుము.

నారా—వెక్కిరింపు లేటికి? మీ యభిప్రాయమేమి? ఆబైరాగిని ప్రాణములకు తెగించి పట్టుకొందమా?

సింగు—"పట్టుకొమ్ము" అని మాట చెప్పవచ్చును. గాని—పట్టుకొనుట మిగుల దుస్సాధ్యము.

నారా—ఎంతదుస్సాధ్యమైనను వానిని పట్టితీరవలయును. ఆతఁడు విలాసోద్యానవనవాసియనియు, హంతకుఁడో హంతకానుచరుఁడో యనియు తెలిసినదిగదా? వారిలో నెవ్వరు పట్టుబడినను "గోటలో పాగా" వేసితిమనుమాటయే.

సింగు—ఆఁ. మీదయవలన నిప్పటికి నెం 636 రు కోటలో పాగా వేసినాడు. ఇంక మనము తరువాయి.

నారా—మీకింతభయము కూడదండి—పోలీసువారికిని వైద్యులకును పిఱికితనముగాని—భయముగాని పనికిరాదండి.—అట్టివక్కఱకు రావు. ధైర్యసాహసేలక్ష్మియని కార్యసాధనకు గడంగవలయును.

సింగు—"బ్రదికియుండిన సుఖములు బడయవచ్చు." అన్నట్టుగా బ్రదికియుంటే యేసుఖమైనాయున్నది. ఈదిక్కుమాలిన వ్యవహారమింతటంతట తేలదు. ఓ నల్లాళ్ళు లీవుతీసేస్తా.

నారా—మీదృష్టియంతా వేరుగావుంది. మీ యిష్టమువచ్చినట్లు చేసుకోండి. మిమ్ములను సవరించుటకు నాకు తీరికలేదు. నేను పోయి యా బైరాగిసంగతి గనుగొనివచ్చెదను.

అని నారాయణస్వామి నలుగురుభటులను వెంటబెట్టుకొని పోయెను.

పాఠక మహాశయులారా ! మనము బైరాగిని జూచిపోవుదమా? మిగిలినవారి సంగతి యింకను జూతమా? ఆఁ, ఏమంటిరి? బైరాగినె చూతమనుచున్నారా? సరే. అట్లయిన నడువుడు.

కుక్కుటేశ్వరాలయములో నొకవైపున నొకబైరాగి క్రొత్తగా వచ్చి ప్రవేశించెను. అతనిసంగతి యింకను బాగుగా గ్రామస్థులకు దెలియదు. అతఁడు జ్ఞానియో, అజ్ఞానియో మనము జెప్పజాలము. ఒడలినున్న విభూతియు, జడలపోగులను జూచి నిజముగ బైరాగియేయని కొందఱు కొందఱనుమానించుచుండిరి.

ఇంతలో నారాయణస్వామి తన శిష్యులతో నటకువచ్చి యా బైరాగికి నమస్కరించి సమీపమున నిలువంబడియుండెను.

ఆయతి కది జనసమయము కాకుంటచే వెంటనే యాతని నాశీర్వదించి కూర్చుండుమని స్థలముజూపి వచ్చినపని యేమనియడిగెను.

"నేనిక్కడ పోలీసుశాఖలో బనిచేయుచుంటిని. ఒక విషయ వ్యవహారములోఁ జిక్కుకొని దానితెన్నులు తెలియక కొట్టుకొనుచున్నాను. మీరు బ్రహ్మస్వరూపులు అగతానాగత విజ్ఞానమయులు. ఆవిషయమై మిమ్ము ప్రశ్నించి త్రోవ దెలిసికొందమని వచ్చితిని. క్షమించి ప్రశ్నించుటకు సెలవా ?" అని యడిగెను.

యతి—మీరు కావలసిన సమాధానము గావలసిన ప్రశ్న నొక కాగితముపై వ్రాసియుండుము. దానితో నొక తెల్లకాగితముగూడ నుంచుము. ఒకగంట పోయినతరువాత గాన్పించుము. మీకు సమాధానము వచ్చును.

నారా—చిత్తము.

అని యట్లు వ్రాసి యొక తెల్లకాగితముగూడ నిచ్చి—

"నేనిప్పు డెటకును వెడలవలసిన పనిలేదు. ఇచ్చటనే యుందును. సాధ్యమైనంత త్వరలో నాప్రశ్నకు సమాధానమిచ్చిన సంతోషించెదను" అన్నను.

యతి—మీ రెన్ని ప్రశ్నలు వ్రాసిరి ?

నారా—ఒకటే.

యతి—ఆ ప్రశ్నలో భాగములున్నవా ?

నారా—అనగా ?

యతి—"ఇప్పటికి కాశీ యాత్రెంత దూరముండును? అప్పటకు సకాలములో జరుగుటకుగలుగునా ?" అనునది నీవొక ప్రశ్నక్రింద నిత్తువు. అట్లుండరాదు ? అవియే భాగములు ఇట్టివేమైన నున్నవా ?

నారా—ఉన్నవి.

యతి—ఎన్ని ?

నారా—మూడు.

యతి—మూడైనను పదునైదు రూపాయలిమ్ము. ఈచీటి పీఠముమీఁద బెట్టి సమాధానము చేసి నడుగుదును. ఒకగంటలో నీసమాధానములు రావచ్చును.

నారా—అంతద్రవ్యము మేమిచ్చుకొనగలమా ?

యతి—ఇచ్చుకొనక తప్పదు.

నారా—విలాసోద్యానవనవాసిని మీరెఱుగుదురా ?

యతి—సరే. అర్థమైనది. మీరటకు వెడలుదురా ? మీ ప్రశ్నలకు సమాధానములు గావలయునా ?

నారా—రెండును గావలయును.

యతి—ఆ రెంటికిని సమాధానము మీరే యెఱుగుదురు. వేరె నన్నడుగు టెందులకు ?

నారా—నే నెఱుంగుదును.

యతి—మీరెఱుంగుదురో తెల్పెదను. దేవళములోనికి రండు.

అని యాతనిని లోనికి దోడ్కొనిపోయి యొకచో గూర్చుండఁబెట్టి తానును చెంతఁగూర్చుండి—

అయ్యా! తమరు నన్నెఱుంగరు మీరాయనుచరులతో నన్ను గుర్తించి—అర్థోక్తిలో—"నాయనుచరులా? నాకనుచరులెవ్వరు? ఇదేమివిరుద్ధమగుసంగతి" అని నారాయణస్వామి భయప్రకంపిత చిత్తంబుతో ననియెను.

అయ్యా! త్వరపడకుఁడు, నావాక్యంబులన్నియు పూర్ణముగా నాలింపుఁడు. వారట్లు నన్ను గుర్తించి నీకెఱిగించిరి. నిక్కమ్ము వెల్లడి కాకుండ నుండుటకై నన్ను బంధింప నిటువచ్చేసితివి. అంతమాత్రమున నీ ద్రోహిత్వము స్థిరపడుననుకొనకుము. అప్రస్తుతవిషయంబులఁ బట్టుకొని బుఱ్ఱచితుక గొట్టుకొనుటకు నేను రాజారావును గానని యెఱుంగుము. విలాసోద్యానవనమున కధికారివని నే నెఱింగితిని. నీవే హంతకుఁడవని రాజారావనుమానించియు బుద్ధిలేమి మాఱుసగమార్గమునఁ బడిపోయినాఁడు. నీవింక నాచేతులనుండి తప్పించుకొని పోవఁజాలవు. నీవు హంతకుఁడవనుటకు ప్రబలనిదర్శనము లున్నవి. కావున నిన్ను దొరతనమువారి పేరిట నిర్బంధించుచున్నాను.

ఇట్లనుచు నా బైరాగి హఠంబుగా వానిపైఁబడి మృగరాజు మృగము నొడసిబట్టినట్లు బట్టి వెంటనే నిగళబద్ధుం గావించి వైచెను.

"అయ్యా! మీరుమిగుల దురన్యాయముగా నన్నుం బంధించి వైచినారు. ఈవిషయమున నేను నిర్దోషినని మనవియొనర్చుకొనుచున్నాను. నా సమాధానములుగూడ మీరు విని నా సమాధానములు మీకు తృప్తికొసంగనిచో నన్నైన బంధించు టుత్తమము. అంతేగాని యుద్యోగములోనుండి—అంతో— ఇంతో—గౌరవముగా కాలక్షేప మొనర్చుచున్న నన్నన్యాయముగా బంధించుట మీకు బాడిగాదు అది

గాక నన్ను బంధించుటకు మీకధికారము గూడ లేదు." అని నారాయణ స్వామి యనెను.

ఓరీ! నీచహృదయా! నేను చెప్పుచున్నాను. నాయధికారపత్రమును జూడుము. నీవు తిరువాతి నా పెదవు రాజారావు విషయమున సరిగా బలి చేయుదువనియు—ఆతని బాంధవులలో నెవ్వడైన హంతకుండైనచో పట్టించి నిర్దోషి మెడకంబమెక్కించు నేమో యని D. S. P. గారు పరిశోధకునిమీంద పరిశోధకునిగా నన్ను నియమించిరి. నేనిటకు నేను మునవచ్చి యీరహస్యము గనిపెట్టితిని. రాజారావు బుద్ధిలేమి నీవు గ్రహించి యావిషయమున నెంతయుండినైన నమ్మూరించుటకు కనుపడగలిగిన ప్లానుకరించితివి. అతడుగూడ నెలుగాలి వీచిన నటు తిరుగుచు, చక్రమువోలె తిరిగినాడు గాని యింతవరకు నీకెట్టి సంశయమైనను బుట్టలేదనినటుల నిన్ను వారు గనిపెట్టలేక పోయిరి. రఘునాథరావుగారు గతించినాడు—వారికి విషప్రయోగము చేయబడినదని గృహము లోని వారికంటె ముందు నీకు దెలిసినది. అది నీకొక లేఖవలన దెలిసిన దని నాకిచ్చి నమ్మించితివి. రాజారావు విషయమున సందేహించెను గాని—నీకృత్రిమలేఖ గాంచి యాతడు నప్పులోనడుగు వైచినాడు. అప్పుడా కాలుగాలుటచే గుప్పిగంతులు లంకించుకొనెనేగాని—సరిగా నిలువజాలక పోయినాడు. విషమాతనికి 9 గంటల కీయబడినది. నీ కుత్తరము 9-10 నిమిషములకందినది. ఎవరో విషమిచ్చిరనుకొన్నచో ఇచ్చినతరువాత నీయుత్తరము వ్రాయవలయును. అనుచరులచే నీకిది యందజేయవలయును. ఇట్టి యుత్తరము రహస్యముగా వ్రాయవల యును గాని బహిరంగముగా వ్రాయరు రహస్యముగాను—తొందర గాను వ్రాయు నుత్తరమింత నిస్సందేహముగా నుండుట కవకాశము లేదు. పది నిమిషములలో నింతనిస్సందేహముగా నుత్తరము వ్రాయుటెక్కడ? వారి యనుచరునిచే బంపుటెక్కడ? నీకందుటెక్కడ? ఇదియంతయు నంత

శ్రమాస్పదమగు విషయముగాదా? అది యట్లుండనిమ్ము పోనీ! నీవానాఁడు హారకుమారబాబుగారి మీటింగులోనికి వెడలితివా?

నా రా—లేదు.

యతి—నీవు నిత్యము రాత్రిభోజన మెన్నిగంటల కొనరింతువు?

నా రా—ఎనిమిది గంటలకు.

యతి—ఆనాఁడేల ౯-౧౦ నిమిషములయినది?

నా రా—కొద్ది యాలస్యమైనది.

యతి—ఎందుకైనదో చెప్పనా?

నా రా—క్షమింపుఁడు.

యతి—ఈచీటి యేమిటో చూడుము. అని యొక కాగిత మిచ్చెను.

నా రా—అది యందుకొని యిట్లు చదివెను.

"ఈరేయి హారకుమారబాబు మీటింగులోనికి మగవారు వెడలెదరు మనమనుకొనినపని యీనాఁడు ప్రారంభింతము. కాళిదాసున కీసంగతి తెలుపుము. రాత్రి మాధుకరవృత్తివేషమున దీపము స్తంభపుచెంత నిలువఁబడుము. మీకు సమయమిచ్చెదను."

చిత్రము. ఒక స్త్రీ యీయుత్తరము వ్రాసినట్లర్థమగుచున్నది. ఇందేదియో గూఢార్థమున్నది. అది నేను గ్రహింపజాలను.

యతి—నేను చెప్పుదునా?

నా రా—చెప్పుడు?

యతి—ఆ యింటియందున్న యాఁడువారు ముప్పురు. నాలవయా చిన బాలిక, ఆముప్పురిలో నొక స్త్రీ వృద్ధ, మిగిలిన కోడండ్రిరువురును యువతులు. వారిరువురిలో నెవ్వరో యొకరు నిన్ను గామించి యుండిరి. ఎవ్వరో మాత్ర మింకను చెప్పజాలను. 'ఆమెనీకీయుత్తరము వ్రాసినది. నీవచ్చటికి మధుకర వేషమున వెడలియుంటివి. మీరిరువు

లేదా తోటలాలో వనలో నుంటిరి. మీకీసమయమునను రహస్యము లన్నియు తెలిసికొనుటవలన బాధితులగుచున్నది. కాళిదాసు నీగూఢచారి. యాతని సర్వవృత్తి కాలేదు మరణించినాడు. నీపాపముంకను పండలేదు గనుక నీవు జీవించితివి. ధర్మాడు ఫలోన్ముఖమునకు వచ్చినది. గాపున బంధింపఁబడితివి. ఆనాఁడట్లు వెడలితివి. గనుకనే నిర్భాజన మాలస్యమైనది. ఆనాఁడు మీరు ప్రారంభింపఁ దలఁచుకొనినదాని హాత్సనే అందరికి సందేహము లేదు. అనవసరమే భూయుపతి నీకొఱకఁ గించినది. అది చెవిని వేసికొని దొంగతనము తెరవను ప్రాంశికొని యింటికి వెడలి [illegible] వెడలి యింటగ తెరపించి [illegible] సట్టివేదు [illegible] యత్నించితివి. పైన పరమేశ్వరుఁడు లేడా?

నారా—అయ్యా! ఇదియంతయు నసత్యకథనము. నేనానాఁడు రెండు గంటలవఱకు రాజేశ్వరియను వేశ్యాగృహమున నున్నట్లు ఋజువు చేయఁగలను. యీయు తెరము నాదిగాదు.

[illegible]—నీదిగాకున్న నీజేబునం దేలయుండును? అవునా! యీ [illegible] అని యింకొకచీటి నాకిచ్చెను. అది యందుకొని చూడఁ డిట్లు చదివెను.

"[illegible]!

మీరు మమ్ము చాల చిత్రముగా గనిపెట్టితిరి. మమ్ము క్షమించితిరి. గనుక [illegible] విలాసోద్యానవనాధి [illegible] నీనాటి సాయంకాలమైదు గంటలకు మీచెంతకు మాయోపాయమున బంపింతుము. ఆతఁడు "విలాసోద్యానవనవాసిని మీరెఱుఁగుదురా? అని ప్రశ్నించును. అది గుర్తుచూచుకొని మీరు బంధించుఁడు. ఈ రహస్యము మే మొకటింగించినట్లాతనికి తెలుపకుఁడు. మేమింక ప్రాంతము నుండక కలకత్తాకు బోవుదము. మమ్ము [illegible] పాడినందులకు మీకు [illegible] వేల వందనములు.

రాముఁడు; భీముఁడు"

అయ్యో! ఆదురితాత్ము లీవిధము నన్ను సర్వనాశన మొనరించిరి అని ఏడ్చెను.

యతి—అగునా పాపము! వారు మిగుల విశ్వాసఘాతకులని నీవు నెరుంగవు.

నారా—అదిగాదయ్యా! వారీవిధముగా నన్నురికంబమెక్కించి వారు నిశ్చింతగా జీవింపదలంచి పన్నిన పన్నాగమిది. ఇంతవిరుద్ధముండునా? మీరు వారినేల బంధింపరైతిరి?

యతి—నేను విలాసోద్యానవనము గండ్లారజూచితిని. కడచిన రేయి యచ్చటనే యుంటిని. నేనచ్చటను వెడలినదియు తిరిగి వచ్చినదియు కూడ నాకు తెలియుంగదు. ఇప్పుడు నీవు చిక్కితివి. ఈరేయి వారిని చిటికలో బట్టితెచ్చెదను. వారిని పడచిన్నైతునని—కలకత్తా పోవిత్తుమని నీవనుకొనుచున్నాము. ఇంకనున్న వ్యవహారమంతయు నాకు తెలిసిపోయినది. ఇప్పుడీయుత్తరము వ్రాసిన యువతినామ మెఱింగింతువా?

నారా—భగవంతునిసాక్షిగా నేనేమియు నెఱుంగను నన్నుంకను బాధింతువు?

యతి—ఇంకను నన్ను మోసము చేయదలంచుచో నెఱ్ఱగాఁ గాలిన ఇనుపగునపములు నీ గుండ్లలో గ్రుచ్చి నీచే నిజము చెప్పింతును.

నారా—అంతచిత్రవధ జేయసంకల్పించినచో నేనేమిచేయగలను?

యతి—నిజమెఱింగింపుము. ఉరితప్పించి ద్వీపాంతరవాస శిక్ష వేయింతును.

నారా—నిజముగా మీ పాదములాన నేనేమియు నెఱుంగను.

యతి—ముమ్మాటికి ?

నారా—ముమ్మాటికిని నేనేపాప మెఱుంగను.

యతి—అట్లయిన నేటిరాత్రి నీయనుచరులతో నీవు కాకినాడ వెడలి బందెలో బడియుండుటకు సర్వసిద్ధముగా నుండుము.

అయిదవ ప్రకరణము

—:o:—

ఇందు వీరి కేదియిష్టము ?

నారాయణస్వామియును, బైరాగి (అనగా డిక్కులేన్ను మన మాకమింకక్కే పిలువవచ్చును.) యును మాటలాడు సమయముననే సాధనగా చేసికొనుచున్న నన్ను భిక్షుకుల చరిత్రమొకటి చదువరుల కెఱింగింపవలసియున్నది.

ఊరి నేటిమొత్తమున కాళ్ళును చేతులును లేనియొక భిక్షుకుడు కూర్చుండుట కనుపడునొక కఱ్ఱలతొట్టెపై కూర్చుండియుండెను. ఆ తొట్టెకి నాల్గువైపులను నాల్గుత్రాళ్ళుకట్టి వాటికొనలు నాల్గును నొకపెనుకఱ్ఱకు గట్టిగాగట్టి దానిని భుజముల పెట్టికొని యిరువురు మోయుచు నిండ్లవెంట వెడలి.

"కాళ్ళు చేతులు లేవు నారాయణా"

"కడుపుకన్నము లేదు నారాయణా"

"చూసేటి ప్రభువులు నారాయణా"

"రాగిడబ్బివ్వండి నారాయణా"

అని కొంతసేపును—

"బాబుగారు కాళ్ళు లేవు"

"అమ్మగారు చేతుల్లేవు"

"ఒక్క-డబ్బు—ఓ బాబు"

"ఇన్ని బియ్యం ఓ అమ్మో"

"ఇస్తేసి కోటిపుణ్యం"

అని కొంతసేపును దిరిగితిరిగి వసూలయినంతవఱకును దండు

క్గాని తెచ్చుకొని వారివారు నియమించుకొనిన ప్రకారము పంచు కొనుట యిట్టి భిక్షకులకు రివాజయియున్నది.

ఈగట్టుమీఁద నున్నవారుకూడ నట్టివారేయైయుందురు. కాళ్లు చేతులు లేనివాని నొకానినో మోసినవా రిరువురును దిట్టు చుండిరి.

కాళ్ళును, చేతులును లేకున్ననూ నీలోప మూతని నోగు దీర్చుటచే యాతఁడుగూడ మోసినవారి నిరువుర దిట్టుచుండెను.

చిన్న చినికి గాలివానయైనట్లాతిట్లాట కొట్లాటక్రింద మారినది. కుంటివాఁడు తిట్టుటయేగాని కొట్ట లేడు. మోసినవారిద్దరును బలవంతు లైన కారణముచేఁ గలియబడిరి. అదిగాక కుంటివానినిగొట్టుట కిద్ద రెందులకు? విస్తారము బలమెందులకు?

ఆబాట వెంబడిబడి బోవువారును, వచ్చువారునుగూడ వారి నడ్డుకొనరైరి. అడ్డుకొనినచో వారు తమ్ముగొట్టుదురని భయపడిరి కాబోలు.

సరిగా నాసమయమున నిరువురు బలిష్ఠులగు పురుషు లామార్గ మునఁ బోవుచుండిరి. పాపమా సొట్టవాఁడదిగాంచి, వారిరువురైనచో, యీయిరువుర నాటంకపరుపగలరను ధైర్యముతో గాఁబోలాతఁడా తొట్టెపైనుండి క్రిందపడి దొరలుచుబోయి వారికాళ్ళపైబడి వారిమార్గ మున కడ్డువచ్చి యాపొట్టి చేతులతో వారికాళ్ళు బట్టుకొని——

“బాబులారా! యీదీనుణ్ణి రక్షించండి. రక్షించండి. యీ ళ్ళిద్దఱు గలిసి కుంటోణ్ణి చాట్లోణ్ణి సంపేత్తున్నారు బాబు రక్షించండి” అని బోరుమనియేడ్చెను.

“ఏమిరా దుర్మార్గులారా! ఈయవధ్యుని గొట్టుటకు మీకు జేతులెట్లువచ్చినవిరా పాపాత్ములారా! లోకువగనాయని [illegible] వానిని గొట్టితిరి. మేము మిమ్ముఁగొట్టిన నేమిచేయుదురు—?” అని యావచ్చినవారిలో నొకఁడనెను.

వారి మనస్సులకు [illegible] వచ్చి [illegible] [illegible] బట్టి [illegible]—[illegible] గడ్డ [illegible] [illegible]—వచ్చిన వారికి చిత్రభ్రాంతి కల్గునట్లు [illegible].—

"బాబూ! [illegible] [illegible] [illegible]—[illegible] వాళ్ల తప్పుంటే [illegible] [illegible] [illegible]. యీ [illegible] సిగ [illegible] గిడండి. యీళ్ళ [illegible] [illegible] మోదిస్తున్నారండి. [illegible] దాంట్లో ఒంటుపడికి-మూడు [illegible] [illegible] నిద్ర [illegible]. [illegible] బాబు ఎంతతిరిగితే-అం[illegible] [illegible] [illegible] తెల్లబడునే? [illegible] మాకే ఇటా [illegible] [illegible] [illegible]—నడలేక [illegible] పోతాండండి. అంచేతగుంటే [illegible] తిరుగావండి. మేము దండించదంతా—[illegible] [illegible] [illegible]... మడిపగ్గరే వుంటదండి. ఈయాల [illegible]—[illegible] సోలెడు బియ్యం మాత్రమే దొరకతాయండి—[illegible] [illegible] దొరకా యని—[illegible] [illegible] [illegible] [illegible] పేచిపెట్టి [illegible] తున్నారండి. ఎక్కడికి పోతే మాకెక్కడ [illegible]? [illegible] పోతె [illegible] [illegible] దానికి? [illegible] [illegible] [illegible] రాదు గదాండి. లేనిపోని పేచిపెట్టి [illegible] [illegible] [illegible]. [illegible] నాయం సెప్పండి? యీయనకి [illegible] [illegible] [illegible]. సెప్పండి బాబూ! సెప్పండి" అని యీ యిరువురును యిటువలెను బట్టి నలిపి వేయుచుండిరి.

"ప్రభువులు [illegible] బాబూ! [illegible] [illegible]. [illegible] చెప్పోట్లే, కుంటోట్లే [illegible] [illegible] [illegible] [illegible] తెలిగవ్వలిత్తున్నారుగాని—అడ్డగాడిదల్లాగున్న యీళ్ళను సూసి యివ్వడం లేదు గదాండి. అల్లాంటిది నాపొట్ట [illegible] నెత్తారంట యీయన వలిద్దరును.

యాయాల కేదో తెగతెంపు చెయ్యి బాబూ. శేషోత్సాల సహాశ్వాదే అనుకున్నాటాను." అని యూపాట్టువాడనెను.

"ఓగేయి మీలో మీరు తగవులాడవలెను. అగస్త్య పైకి నను వ్రుతు. అక్కడే మీరుగవు పరిష్కారము చేయుమనను." అని యూవచ్చినవారనిరి.

"చిత్రం బాబూ! చిత్తము. ధర్మస్వరూపులు. రండి. బాబూ! రండి" అని పాట్టువాడనెను. విశ్వగాంధ్రుడు వచ్చిన వారి చేతులు విడువక యే నడుచుట ప్రారంభించి వచ్చినవారుగూడ నడువగా కాళ్ళ కేదో యడ్డున్నట్లయి క్రిందికి చూచుకొనిరి. ఇంకేమున్నది. ఇరువురి కాళ్ళకున్న సంకెళ్లు నడికోయియున్నవి! ఆవంగతి వారుగ్రహించిరి:-

ఓరోరి తులువలారా! ఎవరురా మీరు? విశ్వగాంధ్రునవలె నటించి మా కాళ్ళకు సంకెళ్ళు దగిలించితిరా? పులితో చెలగాటలాడ సాహసించితివా? ఇదిగో! పిస్తోలుతో మిమ్ముఁ గాల్చి :—

బాబూ! పిస్తోలుతో నమ్ము గాల్తురా? మేము దొంగలమా? దొంగవస్తువులు దెచ్చి మార్వాడికి విక్రయించితిమా? పరహస్త్యలోనరించి యాశిరస్నమాయకుడగు మార్వాడీ యింటఁ బడవేసితిమా? మమ్మెందుకు గాల్పవైతురు బాబూ!"

ఇట్లనుచునే మిగుల చాతుర్యముతో వారి నిరువురఁ బడవైచి మిగుల గట్టిమైనట్టి హస్తములకుఁగూడ సిగళ్ళంబులు దగిలించి వైచిరి. వెంటనే వారి జేబులు, మొలలు దడిమివైచి పిస్తోళ్ళు లాగి వైచిరి. వారివారి మొలలో గుప్తముగా భద్రపరుపబడియున్న చిన్న కైజారులఁగూడ లాగుకొని :—

"బాబులారా! ఈమూడు శ్రీకృష్ణజన్మమందిరములో గృహప్రవేశ మొనరించుటకు దయచేయండి. మీరెవరిని కొంప నట్టేట గట్టదలంచి మిగుల గృతిముగా బలవంతరావును వధించి యాశిరస్సు

మార్వాడీ స్త్రీహంతకుడ బడినైనారో ఆ మార్వాడీ లాభాదేమీ మీ పాదములు స్వయముగా బట్టి పశ్చాత్తాపము జగిలించినాడు. ఇంక మీకీ జన్మలో పిచ్చిలవిడిగా తిరుగు అనుభవము. మీ పాపము పూర్తిగా ఫలించినది. నేను రాజారావునని యు, యీతడు నా స్నేహితుడైన గోవిందరాజనియు తెలుసుకొనుడు. ... మీ స్వార్థము కొరకు మిమ్ము నాశ్రయించిన వాడు వంకాయల ... నటించి మిమ్ము మోసగించిన వాడీ గోవిందుడే. మీకొరకు బోలీసు వారిని బంపించినవాడను నేనే. అప్పుడు మీయొద్దనున్న కిన్నగానుండి పారిపోయితిని. అది తెలిసికొనియే యిచ్చ ... మిమ్ము బట్టితిని. ఇంక మీకు విముక్తి లేదు. ... నెవ్వరో? ఆతడు రాఘవాధరావుగారి ... వహించుట కేమి కారణమో చెప్పి వేయుడు. మీ ... కర్మానుభవము ... సత్యమును ... విధంబుగ కాని మీ ప్రాణములు నిలిపెదము కాదు. మేము ... ఆసత్యముతో చూడదొడంగితిరా యెట్లుగా ... మీమొదటెల్ల గాల్చి-వరుసగున్న నేడీచుమురు వాల్చై ... చి—మిమ్ము చిత్రవధ చేసి—మీచే నిజము చెప్పింతుము. అప్పుడు మీరెంత యేడ్చినను మీరు క్షమింపబడరు. ఊరదీసి నిమిషములో మీ ప్రాణములు దీయరు. పూర్వకాలములో నున్నట్లోకపీనాకు దిట్టముగా మేకులు గొట్టించి యుంచు మిమ్ము బెట్టి గట్టిగా మూతబిగించి మిగుల నెత్తైన స్థలమునుండి క్రిందికి దొర్లించి మిమ్ము హింసించి—హింసించి-చంపించెదను. ఇంకా మీకేది యిష్టము" అని రాజారావు ప్రకటించెను.

దొంగల చరిత్ర.

"అయ్యా! ఇంతవఱకువచ్చినవిధమ్ము లింక గారిని నెంచ లను? మేము నాఁడు వేసవాఁ నున్న హృదిడనిమిత్తమునకు మాటల్చుకొన జాలకపోయితి. ఈనూర్వాడి లాబాయె మాకొంచ నివిధముగా కూర్చినాఁడు. అదిగాక పాపమేనాటికిని బిడ్డలు లేకపోయినను. ఈ సందర్భమున నున్నరహస్యమెల్ల మీరు బూర్తిగా నెఱింగించినైతును. మమ్ము చిత్రవధ చేయకుండ ద్వీపాంతరవాసశిక్ష విధింపజేయుటకు మీరు బాధ్యులు-అట్లు మీరు వాగ్దానముచ్చితిరిగాన యాథార్థస్థితి నెరింగించుచుంటిమి వినుండు. ఇచ్చట నిలువంబడి చెప్పుకొనుట యొగుంపే నాచెఱుప్రగట్టున గూర్చుండను నముపుఁడు."

అని వారనగనే మెల్లగను నటకలిగిరి. అట గూర్చున్నపిమ్మట వారిలో నొకడిట్లనెను.

అయ్యా! దుర్గమునకు, కేశవుఁడు ననువారిరువురు శ్యామసుందరులు. నక్కపల్లి ప్రాంతమున మిగుల ప్రసిద్ధికెక్కిన దొంగలు. నిజముగా వారు పరమేశ్వరునకుఁ గూడ భయపడువారుగారు. ఒకనాఁడు మేము నక్కపల్లిలో బూడదనూడి యెనిమిదివేలు గెల్చుకొని మాస్వగ్రామమగు రాజుపాలెము పోవుచుండ పైదొంగలు మమ్ము జుట్టుకొని దారిమీఁద బలవంతముగా మాచెక్కలు విఱిచికట్టి—మా ద్రవ్యము దోఁచికొని మమ్ముగూడ తమగూడెములోనికి దోడ్కొని పోయి యొక్కచో బంధించి యుంచిరి.

మరికొన్ని నెలలకు రామచంద్రరావు అను వానినిగూడ నట్లే బంధించి తెచ్చి మాప్రక్క కొట్టులో బంధించి యుంచిరి.

ఆతఁడు మిగుల తెలివితేటలైనవాఁడు, క్రమక్రమముగా నెల దినములగునాఁటికి మంచిమాటలవలన మమ్ము తనవారిగా నొనర్చు

గాని యెక్కడ కిఁబోవుటకు మార్గము లాలోచించు చుంటిమి. ఇట్లుండ.
కాని కొంతమాత్రము మా లాభకారిగా లేదు. పిల్లపిల్లగా వాఁడొంగల
గుట్టలు నా రామచంద్రరావు తెలిసికొనెను. వారిబసకు రెండు
మైళ్ళ దూరమునఁ గలయొక లోయలో వారు త్రవ్వములు, బంగారు
కాసులును పాతుచేయఁబడి యుండెను. దాని సంగతి యీ బావమరు
దులకును—ఇంక నిద్దఱు ముఖ్యులకు దొంగలకును తెలియును. ఇట్లు
మూఁడేండ్లు గడచినవి. కేశవుని కొక కొడుకు పిల్లవాఁడు పదియేండ్ల
వాఁడు గలఁడు. దుర్గమునకు బిల్లలు లేరు. ఇట్లుండ భగవంతుని దయ
వలన దుర్గముని భార్య గర్భము ధరించెను. దాని సంతసమునకు
మితిలేకుండెను. ఆ వార్త వాఁడు వినినప్పటి నుండియు మహోన్మాదము
తో జూచుచుండెను. ఆదయనాధారముగా జూచుకొని పారిపోవుటకు
మేము పూర్వరమును సంకల్పించుకొని సమయమునకై నిరీక్షించి
యుంటిమి. ఎప్పటికప్పుడే యీ రామచంద్రరావుగారు మా కాళ్లు
గొల్చుచుండిరి. పారిపోవుట కవకాశము చిక్కినచో పోలీసునకే కూడ
ము వప్పగింతుమనియు—మావారల లోయలోనున్న ధనము—
మువ్వురము సమానముగ బంచుకొందమనియు నేర్పరచుకొంటిమి
ఇట్లుండ నొక సుముహూర్తంబున దుర్గముని భార్య యొకాఁడుబిడ్డను
గనియెను. ఆఁడుబిడ్డ పుట్టినందుల కాదుర్గముఁ డించుక విచారించెను
గాని కేశవుఁడు మాత్రము తనకు కోడలుపుట్టినదని సంతసించెను. అం
దుకు దుర్గముఁడు సంతసించెను. పదునొకండవదినంబు బాలసారెగను
కానాఁడు తన సేవకులను—అనుచరులను-స్వేచ్ఛగా త్రాగుడనియు-
ఆడుడనియు-నాజ్ఞాపించి మమ్ముఁగూడ వారితోఁగలిపివైచెను. రామ
చంద్రరావు నందుఁజూచుకొని—ఏదో చిత్రమగు నాటకల్పించి-యా
టలో దొంగ లెల్లరును మూఁడుదినములవఱకు కండ్లు తెఱవకుండునట్లు
దిట్టముగా త్రాగించుచు మాకు సంజ్ఞచేసెను. వెంటనే మాకీముఁడు.

తప్పించుకొని సర్కారువారి వెదకుచున్న పోలీసువారిని, కాలమందు గ్రామస్థులను కొట్టబెట్టుకొని నిముషమాత్రములోనే పటుకువచ్చెను.

